

రిషికేష్‌ను సన్మానిస్తున్న ప్రతినిధులు

సిమ్స్ ఒలింపియాడ్‌లో విద్యార్థి ప్రతిభ

తాండూరు, జూన్ 29 (ఆంధ్ర జ్యోతి): సిమ్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో తాండూరు పట్టణానికి చెందిన నాలుగో తరగతి విద్యార్థి రిషికేష్ ప్రతిభ చాటాడు. ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి సిమ్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో రిషికేష్ రాష్ట్ర స్థాయిలో నాలుగో స్థానంలో నిలిచాడు. దీనికి సంబంధించి హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వాహకులు రిషికేశ్‌కు ప్రతిభ పురస్కారాన్ని అందజేశారు. ప్రతిభ చాటిన రిషికేష్‌ను తాండూరుకు చెందిన పలువురు అభినందించారు.



ధ్వంసమైన శ్మశానవాటిక రోడ్డును పరిశీలిస్తున్న వెంకట్రాములు

సర్వేయర్‌ను సస్పెండ్ చేయాలి

» వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు

యాలాల, జూన్ 29(ఆంధ్రజ్యోతి): దళితులు, మైనార్టీలకు సంబంధించిన భూమిపై తప్పుడు సర్వే చేసిన సర్వేయర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు డిమాండ్ చేశారు. ఆదివారం యాలాల మండలం రాస్నం గ్రామంలో ధ్వంసం చేసిన దళితుల శ్మశానవాటిక రోడ్డును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నంబర్-129లో ఉన్న దళితుల శ్మశానవాటిక రోడ్డును కొందరు జేసీబీతో తొలగించారన్నారు. అంతేకాకుండా దళితులు, ముస్లింల భూమిని ఆక్రమించుకొని గొడవలు సృష్టించేందుకు చూస్తున్నారని ఆరోపించారు. స్థానిక పెద్దమనిషి సదానందరెడ్డి తనకు అనుకూలమైన సర్వేయర్‌ను పిలిపించుకొని సర్వే చేసుకున్నాడన్నారు. రాజకీయ నేతల ప్రోత్బలంతోనే ముస్లింలు రోడ్డును ధ్వంసం చేసినట్లు చెప్పారు. కలెక్టర్, రెవెన్యూ అధికారులు స్పందించి సమస్యను సానుకూలంగా పరిష్కరించాలని కోరారు. ధ్వంసం చేసిన రోడ్డును మళ్లీ వేయించాలని, కబ్జాకు గురైన భూములను ఎవరివో వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మహిపాల్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గప్ప, రాస్నం గ్రామస్తులు కుమ్మరి పల్లి లక్ష్మప్ప, ఆశప్ప పాల్గొన్నారు.

వర్షాకాలం.. వ్యాధుల భయం

సీజనల్ రోగాలతో అప్రమత్తత అవసరం

కలుషిత నీరు, అపరిశుభ్ర ఆహారం తీసుకోవద్దు

పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి

జాగ్రత్తలతోనే సంపూర్ణ ఆరోగ్యం

7

ఆశావహుల చూపు.. రిజర్వేషన్ల వైపు

పల్లెల్లో స్థానిక ఎన్నికలపై జోరుగా చర్చ

పోటీకి సై అంటున్న నాయకులు

8

సీఎం రేవంత్‌రెడ్డి ఇలాకా కొడంగల్‌లో అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతోంది. 21 ఫిబ్రవరి 2024లో రూ.500 కోట్లకు పైగా నిధులతో కొడంగల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. ప్రధానంగా కొడంగల్ - నారాయణపేట ఎత్తిపోతల పథకం, మెడికల్, వెటర్నరీ, వ్యవసాయ, నర్సింగ్ తదితర కళాశాలల నిర్మాణానికి భూమిపూజ చేసినా పనులు ప్రారంభం కాలేదు. రాష్ట్రంలోనే మోడల్‌గా కొడంగల్‌లో ఇంటిగ్రేటెడ్ వసతిగృహ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దీని కోసం ఏడాది క్రితం నిధులు మంజూరు చేసి స్థలం కేటాయించి శంకుస్థాపన చేశారు. అయినా పనుల్లో పురోగతి కనిపించడం లేదు.



ఇంటిగ్రేటెడ్ వసతిగృహ నిర్మాణానికి కేటాయించిన స్థలం

జాప్యమేల.. జహాపనా?

కొడంగల్ అభివృద్ధిలో కనిపించని పురోగతి!

భూమిపూజకే పరిమితమైన పనులు

నిధులు మంజూరు..

బాధితులకు పరిహారం అందజేత

అయినా పనులకు బీజం పడని వైనం

అసహనం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు

కొడంగల్, జూన్ 29(ఆంధ్రజ్యోతి): కొడంగల్ మండలంలోని ఎరన్‌పల్లి శివారులో మెడికల్, వెటర్నరీ, నర్సింగ్ తదితర కళాశాలల నిర్మాణానికి 60 ఎకరాలకు పైగా స్థలం కేటాయించారు. బాధితులకు పరిహారం అందించినా పనుల ప్రారంభానికి ఆటంకం ఏర్పడుతుంది. పనులు చేపట్టేందుకు వెళ్తే భూ బాధితులు సహకరించకపోవడంతో పనుల్లో జాప్యం జరుగుతోంది. ఈ విద్యాసంవత్సరం నుంచి మెడికల్ కళాశాలను ప్రారంభించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించినా ఫలితం లేకుండా పోతోంది. మెడికల్, వెటర్నరీ, నర్సింగ్, కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకం టెండర్ పనులు పూర్తయినా మరికొన్ని పనుల్లో పురోగతి కనిపించడం లేదు. రూ. వెయ్యి కోట్లతో చేపట్టిన పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ రోడ్ల పనులు మినహా మిగతా అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు.



కొడంగల్‌లో ఇంటిగ్రేటెడ్ వసతిగృహ నిర్మాణానికి శంకుస్థాపనలో తిరుపతిరెడ్డి, గురునాథ్‌రెడ్డి(ఫైల్)

ముందుకుసాగని 'ఇంటిగ్రేటెడ్'

కొడంగల్ ప్రాంత పిల్లల విద్యాభివృద్ధికి రాష్ట్రంలోనే మొదటగా మోడల్ ఇంటిగ్రేటెడ్

పనుల్లో వేగం పెంచాలి



వెనకబాటు, వివక్షతకు గురైన కొడంగల్ ప్రాంతాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేయాలి. సీఎం సొంత నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది నిధులు మంజూరైనా పనుల్లో జాప్యం జరుగుతోంది. మెడికల్ కళాశాల, కొడంగల్ - నారాయణపేట ఎత్తిపోతల పనులను త్వరగా పూర్తి చేయాలి.

- ఇందనూర్ బషీర్, సీపీఐ నాయకుడు

అభివృద్ధికి అందరూ సహకరించాలి



కొడంగల్ ప్రాంతానికి మంజూరైన అభివృద్ధి పనులను నాణ్యతతోపాటు వేగవంతంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలి. ఇలాంటి అవకాశాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలి. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే భారీగా నిధులు మంజూరు చేశారు.

- వెంకట్‌రెడ్డి, కడా ప్రత్యేకాధికారి

'రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం'

వికారాబాద్,జూన్ 29 (ఆంధ్ర జ్యోతి): తెలంగాణలో విద్యాశాఖకు మంత్రి లేకపోవడం విచారకరమని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ హరీశ్‌రావు ఆరోపించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల లేమితోపాటు విద్యార్థులకు పుస్తకాలు అందకపోవడం ప్రభుత్వ అసమర్థతను తెలియజేస్తుందన్నారు. జిల్లాలో ప్రైవేటు పాఠశాలల్లో అధిక ధరలకు పుస్తకాలు అమ్ముతున్నా డీఈవో, ఎంఈవోలెవ్వరూ పట్టించుకోవడం లేదన్నారు. పేద, మధ్య తరగతి తల్లిదండ్రుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం బస్‌పాస్ చార్జీలు పెంచి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తోందని, సరిపడా బస్సులు లేక ఫుట్ బోర్డులపై ప్రాణాలతో ఆటలాడుతున్నారని ఆరోపించారు. స్కాలర్‌షిపులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉండడం వల్ల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్నారు. వెంటనే విద్యాశాఖకు మంత్రిని నియమించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే డీఈవో, ఎంఈవో కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఆశలకు జీవం



గత నెలలో కురిసిన వర్షాలకు రైతులు ముందస్తుగా పత్తి, పెసర, మినుము విత్తనాలను విత్తుకున్నారు. అప్పటినుంచి వరుణుడు ముఖం చాటేయడంతో వచ్చిన మొలకల్లో ఎదుగుదల కనిపించలేదు. బషీరాబాద్ మండలంలో రెండు, మూడు రోజులుగా మోస్తరు వర్షాలు కురుస్తుండడంతో మొలకలకు జీవం పోసినట్లయింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జూన్‌లో లోటు వర్షపాతం నమోదైనా బోరుబావుల కింద వరినాట్లు వేసుకుంటున్నారు. వర్షాలు కురిస్తే సాగు పనులు ఊపందుకోనున్నాయి. ఈసారి వానకాలం సీజన్‌లో మండల వ్యాప్తంగా అన్ని రకాల పంటలు కలిపి 25 వేలకు పైగా ఎకరాల్లో సాగు చేస్తున్నట్లు వ్యవసాయాధికారులు చెబుతున్నారు. - బషీరాబాద్, జూన్ 29(ఆంధ్రజ్యోతి)

ఘనంగా గోరింటాకు ఉత్సవం

ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి గ్రామం ఆర్ఎల్ నగర్ కాలనీలో గోరింటాకు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహంకాళి అమ్మవారి ఆలయంలో మహిళలంతా ఒకచోట చేరి చేతులకు గోరింటాకు పెట్టుకొని మురిసిపోయారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- కీసర, జూన్ 29(ఆంధ్రజ్యోతి)



కులకచర్లలో మోస్తరు వర్షం



కులకచర్ల మండల పరిధిలో ఆదివారం సాయంత్రం మోస్తారు వర్షం కురిసింది. పదిహేను రోజులుగా వరుణుడు కరుణించకపోవడంతో వానలు లేక రైతులు ఆందోళనకు గురయ్యారు. వర్షాకాలంలోనూ ఎండలకు ఉక్కిరిబిక్కిరైన ప్రజలు కురిసిన వర్షానికికాస్త ఉపశమనం పొందారు. రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


- కులకచర్ల, జూన్ 29 (ఆంధ్రజ్యోతి)

హస్తరేఖ

కాంగ్రెస్‌లో సంస్కరణల పర్వం



సంస్థాగతంగా మార్పులు చేస్తున్నాం



పార్టీలో సంస్థగతంగా చాలా మార్పులు రాబోతున్నాయి. 2017 కంటే ముందు నుంచి కాంగ్రెస్‌లో ఉన్న వారికి ప్రాధాన్యం ఇచ్చి పార్టీ గ్రామ, మండల స్థాయి అధ్యక్ష పదవులు కట్టబెట్టాలని అధిష్టానం నిర్ణయించింది. సీనియర్లు పోటీలో లేనిచోట ఏకాభిప్రాయంతో జూనియర్లకు పదవులు ఇవ్వాలని నిర్ణయించాం. జూన్ 30 తర్వాత పార్టీ జిల్లా అధ్యక్షుడిని ఎన్నుకుంటాం. పార్టీ పరిశీలకులు జిల్లా అధ్యక్షుడి ఎన్నికలు నిర్వహిస్తారు.

- దారాసింగ్, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

పార్టీ పదవుల కోసం వివరాల సేకరణ

పక్కాగా నాయకులు, కార్యకర్తల బయోడేటా

వీటి ఆధారంగానే నేతలకు పదవులు

నేడు తాండూరు నుంచి కార్యక్రమానికి శ్రీకారం

తాండూరు, జూన్ 29(ఆంధ్రజ్యోతి): అధికార కాంగ్రెస్ పార్టీలో సంస్కరణలు మొదలయ్యాయి. గ్రామ స్థాయి, మండల, డివిజన్, బ్లాక్ స్థాయి కార్యకర్తలు, నాయకులకు సంబంధించిన వివరాలను సేకరించే పనిలో అధిష్టానం నిమగ్నమైంది. వివరాల నవీకరణ కోసం ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మూడు రకాల ఫామ్స్‌ను తయారు చేశారు. పార్టీలో నామినేటెడ్ పదవులు, జిల్లా రాష్ట్ర స్థాయి పదవులు పొందాలనుకుంటే ఈ మూడు రకాల ఫామ్స్‌లో ఉన్న సమాచారాన్ని ధ్రువీకరించిన తర్వాతే పదవులను పార్టీ నాయకులు కట్టబెట్టనున్నారు.

కష్టపడిన వారికే ప్రాధాన్యం!

పార్టీలో కష్టపడి పని చేసిన వారికి ప్రాధాన్యం ఇచ్చే క్రమంలో పదవులు కట్టబెట్టేందుకు వివరాలు సేకరించనున్నారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్‌లోకి వచ్చిన ఇతర పార్టీల నేతలు పదవులు పొందుతున్నారని సీనియర్ నేతలు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలో లేనప్పుడు సైతం పార్టీ వెన్నంటి ఉన్నా తమకు అన్యాయం జరుగుతుందని, పార్టీని నమ్ముకుని పని చేసినా తమకు పదవులు దక్కడం లేదని పార్టీ పెద్దల ముందు గోడు

మిగతా 8వ పేజీలో...

తాండూరు నుంచి షురూ..

పార్టీ సంస్థాగత నిర్మాణానికి అధికార కాంగ్రెస్ జిల్లాలో తాండూరు నియోజకవర్గం నుంచి శ్రీకారం చుట్టనున్నారు. సోమవారం నుంచి మండలాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి హాజరవుతున్నారు. మనోహర్‌రెడ్డితోపాటు పార్టీ పరిశీలకులు వినోద్ కుమార్‌రెడ్డి, రాంశెట్టి, నరేందర్ పాల్గొని ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు.

వైభవంగా మృత్యుంజయ

హోమం

తాండూరు రూరల్, జూన్ 29, (ఆంధ్రజ్యోతి): తెలంగాణ - కర్ణాటక సరిహద్దులోని కొత్లాపూర్, రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం గణపతి మృత్యుంజయ హోమం ప్రారంభించారు. ఇది మూడు రోజులపాటు కొనసాగనుంది. హోమాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాత కర్ణాటక విద్యాశాఖ మాజీ మంత్రి అరవిందలింబావళి ఈ హోమాలను నిర్వహిస్తున్నారు. కేరళకు చెందిన ఎనిమిది మంది వేదపండితుల ఆధ్వర్యంలో హోమం జరుగుతుంది ఆలయ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నవీన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస్ పంతులు, ఆలయ కమిటీ సభ్యులు బైండ్ల రాజు, లాలయ్యగౌడ్, లల్యానాయక్, శాంతప్ప, లక్ష్మి, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న వేద పండితులు



రన్నింగ్‌లో పోటీ పడుతున్న క్రీడాకారులు

అట్టహాసంగా క్రీడాపోటీలు

» హోరాహోరీగా తలపడిన క్రీడాకారులు

» పాల్గొన్న 200 మందికి పైగా విద్యార్థులు

శామీర్‌పేట, జూన్ 29(ఆంధ్ర జ్యోతి): మండలంలోని తూంకుంట రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ గ్రౌండ్స్‌లో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా సబ్ జూనియర్ అండర్ - 10, 12, 14 బాలబాలికలకు క్రీడా పోటీలను ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని 15 పాఠశాలల నుంచి దాదాపు 200 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. 60 మీటర్లు, 600 మీటర్ల రన్నింగ్, లాంగ్ జంప్, హై జంప్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, బాల్ త్రో పోటీల్లో హోరాహోరీగా తలపడ్డారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన 40 మంది క్రీడాకారులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిల్లో విజేతలుగా నిలిచారు. ఇందులో 20 మంది క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో జరుగనున్న అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు పంపనున్నారు.



విజేతకు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న రాజశేఖర్

ఆటల్లోనూ రాణించాలి

క్రీడా పోటీలను ప్రారంభించిన అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి దోహదపడతాయన్నారు. జూలై 6న వరంగల్‌లో రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలు ఉన్నాయని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అశోక్‌కుమార్, జాయింట్ సెక్రటరీ, ఆర్గనైజింగ్ సెక్రటరనీ కూరపాటి రాజశేఖర్, వివిధ పాఠశాల పీఈటీలు అభినందించారు. ప్రోత్సాహక బహుమతులు, మెడల్స్‌తోపాటు ప్రశంసాపత్రాలను అందజేశారు.

సమయానికి రాని బస్సులు..
ప్రయాణికుల నిరీక్షణ


ధారూరులో బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు

ధారూరు, జూన్ 29(ఆంధ్రజ్యోతి) పోతే అటే.. వస్తే ఇటే అన్న చందంగా ఆర్టీసీ బస్సు సర్వీసులు ఉన్నాయని ప్రయాణికుల విమర్శిస్తున్నారు. తాండూరు, వికారాబాద్ డిపోల నుంచి వివిధ రూట్లలో నడుపుతున్న బస్సుల సమయపాలన పాటించక ప్రజలు బస్సు కోసం గంటల కొద్దీ వేచి ఉంటున్నారు. తాండూరు, వికారాబాద్, హైదరాబాద్ ప్రాంతాల వైపు నడుస్తున్న బస్సులు వస్తే ఒకేసారి రెండు, మూడు వెంటవెంటనే వస్తున్నాయని, ఆ తర్వాత గంటల తరబడీ రావడం లేదని ప్రయాణికులు చెబుతున్నారు. గంగల తరబడి బస్టాండ్‌లలోనే వేచి ఉండడంతో దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు సకాలంలో గమ్యస్థానాలు చేరలేకపోతున్నారు. బస్సులు ఆలస్యంగా వచ్చే బస్సులో కనీసం నిల్చునేందుకు కూడా జాగ లేక ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, మహిళలు ప్రమాదకరంగా ఫుట్‌బోర్డు ప్రయాణం చేస్తున్నారు. ఉచిత ప్రయాణంతో మహిళలు ఎక్కువగా బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారు. దీంతో బస్సుల్లో సీట్ల సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఎక్కుతున్నారు. ధారూరు బస్టాండ్ నుంచి నిత్యం వివిధ ప్రాంతాలకు ప్రయాణాలు సాగించే వందలాది మంది సమయానికి బస్సుల రాక, వచ్చిన బస్సుల్లో మితిమీరి ఉన్న ప్యాసింజర్లతో బేజారవుతున్నారు. ఏ బస్సు ఏప్పుడు వస్తుందనే సమచారం బస్‌స్టేషన్‌లో అందుబాటులో లేదు. బస్సుల వివరాలను అడుగుదామన్నా స్టేషన్‌లో ఆర్టీసీ సిబ్బంది లేరని ప్రజలు వాపోతున్నారు. బస్సులు ఎప్పుడు వస్తే అప్పుడే ఎక్కి వెళ్లిపోతున్నామని, వేచి ఉండే బాధ తప్పుతుందని అంటున్నారు. గంటల తరబడి నిల్చోలేక పోతున్నామని వాపోతున్నారు. వికారాబాద్, తాండూర్ డిపోల నుంచి తాండూర్, హైదరాబాద్ రూట్లలో బస్సులను సమయానికి నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు.



బస్సులో కిక్కిరిసి ప్రయాణిస్తున్న జనం

కొత్త మైల్‌స్టోన్ పాతించరా?

- ఒకసారి విరిగిన రాయికే మరమ్మతులు
- మరోసారి విరిగిన సూచిక.. ఆర్అండ్‌బీ నిర్లక్ష్యం



విరిగిన కిలో మీటర్ రాయి

షాద్‌నగర్ అర్బన్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ చౌరస్తా నుంచి సోలీపూర్ వై జంక్షన్ వరకు విస్తరించిన రోడ్డు పనుల్లో భాగంగా సిమెంట్‌తో తయారు చేసిన కిలో మీటరు రాళ్లను పాతారు. రోడ్డు పనులు పూర్తికాగానే పాతిన రాళ్లలో ఉషోదయ షాపింగ్ మాల్ ఎదుట పాతిన రాయిని వాహనం ఢీకొట్టడంతో అది విరిగింది. ఆ రాయిని తొలగించి కొత్త మైల్ స్టోన్‌ను పాతాల్సి ఉండగా విరిగి సిమెంట్ దిమ్మెకే సిమెంట్ పూసి రంగు వేశారు. కొన్నాళ్లకే అదే రాయి మరోసారి విరిగిపోయింది. రాయి విరిగి నెలలు గడుస్తున్నా దాని స్థానంలో కొత్తది పాతడం లేదు. మరమ్మతయినా చేయించడం లేదు. విరిగిన రాయిని ఎలా పాతుతారని కాంట్రాక్టర్‌ను అధికారులు ప్రశ్నించి ఉంటే అప్పుడే కొత్త రాయి పాతేవారేమో. అర్అండ్‌బీ అధికారులు పట్టించుకొని కొత్త మైల్‌స్టోన్‌ను పాతించాల్సి ఉంది.

ప్రాణాలతో చెలగాటం

- ఇరుకు రోడ్డుపై రెండు వైపులా కార్ల పార్కింగ్!

వికారాబాద్, జూన్ 29(ఆంధ్రజ్యోతి):ఆహ్లాదకర వాతావరణంలో గడుపుదామని వచ్చే పర్యాటకు ప్రాణాలతో అటవీ శాఖ అధికారులు చెలగాటం ఆడుతున్నారు. అనంతగిరి ఘాట్‌రోడ్డులో నందిఘాట్ వద్ద ఉన్న పార్కింగ్ స్థలంలో పనులు జరుగుతుండగా పార్కింగ్‌లోకి కార్లు వెళ్లడం లేదు. దీంతో అటవీ శాఖ సిబ్బంది వాహనాలను ఘాట్ రోడ్డుకు ఇరువైపులా పార్క్ చేయిస్తున్నారు. అయితే ఇది ప్రాణాలతో చెలగాటంలా మారింది. గుట్టపై వేగంగా వచ్చే వాహనాలు ఏ మాత్రం కొద్దిగా రోడ్డు కిందికి దిగినా పార్క్ చేసిన వాహనాలను ఢీకొనడం ఖాయం. అసలే ఇరుగ్గా ఉన్న ఈ రోడ్డులో రెండు వైపుల నుంచి వాహనాలొస్తే సైడ్ ఇచ్చేందుకు రోడ్డు కిందికి దిగేందుకు వీలు లేకుండా పార్కింగ్ వాహనాలతో ఇబ్బంది ఏర్పడుతోంది. సెలువు రోజుల్లో అనంతగిరికి వేలాదిగా పర్యాటకులు వస్తున్నారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు రోడ్డు పక్కన పెడుతున్న వాహనాలను గుట్ట కింద లేదా లేదా పార్కింగ్ స్థలంలో పనులు త్వరగా పూర్తిచేసి రోడ్డు పక్కన పార్కింగ్ లేకుండా చూడాలని పర్యాటకులు కోరుతున్నారు.


నందిఘాట్ వద్ద రోడ్డుకు రెండువైపులా ప్రమాదకరంగా నిలిపిన కార్లు


పార్క్ చేసిన కార్లతో ఇరుగ్గా మారిన రోడ్డు


రెండు రూట్ల నుంచి వచ్చిన వాహనాలతో స్తంభించిన ట్రాఫిక్

అనధికారికంగా లబ్ధిదారుల గృహ ప్రవేశాలు


పూజలతో గృహ ప్రవేశాలు చేస్తున్న లబ్ధిదారులు

మంచాల, జూన్ 29(ఆంధ్రజ్యోతి): మండల పరిధి లింగంపల్లి గేటు వద్ద నిర్మించి డబుల్ బెడ్‌రూం ఇళ్లలోకి లబ్ధిదారులు ఆదివారం అనధికారికంగా గృహ ప్రవేశాలు చేశారు. లింగంపల్లి గేటు వద్ద గల స్థలంలో ప్రభుత్వం మూడు వరుసల్లో (1+2) అంతస్థుల చొప్పున 98డబుల్ బెడ్‌రూం యూనిట్లను నిర్మించింది. లింగంపల్లి, నోముల, మంచాలకు చెందిన లబ్ధిదారులు, రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డ చెన్నారెడ్డిగూడకు చెందిన వారి ఐదు కుటుంబాలతో కలిపి మొత్తం 96 మందికి ప్రభుత్వం ఇళ్లను కేటాయించింది. నిర్మాణాలు పూర్తయి ఆరేళ్లయినా లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేయలేదు. దీంతో లబ్ధిదా రులు పలుమార్లు ఆందోళనలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏడాదిన్నరగా ఇళ్ల పంపిణీపై చర్యలు తీసుకోలేదు. దీంతో ఇటీవల లబ్ధిదారులు మూడుసార్లు ఇళ్ల సముదాయాల వద్ద ఆందోళనలు చేశారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి స్పందిస్తూ డబుల్ బెడ్ రూం ఇళ్లలో విద్యుత్, నీరు, డ్రైనేజీ వసతులు పూర్తిచేసి 15రోజుల్లో పంపిణీ చేస్తామని రెండు రోజుల క్రితం మండల పర్యటన సందర్భంగా హామీ ఇచ్చారు. అయినా మాట వినని లబ్ధిదారులు ఆదివారం అనధికారికంగా గృహప్రవేశాలు చేశారు. ఆర్ఐ రమేష్ లబ్ధిదారులతో మాట్లాడుతూ.. మిగిలి ఉన్న పనులు త్వరలో పూర్తి చేస్తామని, అప్పుడే అధికారి కంగా గృహ ప్రవేశాలు చేయాలని ఒప్పించే ప్రయత్నం చేసినా వారు ఆయన మాట వినలేదు. తాము ఉదయం ఇళ్లలో ఉండి వంటావార్పు చేసుకుని, సాయంత్రానికి తిరిగి వెళ్తామని తెగేసి చెప్పా రు. ఇప్పటికైనా మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులు, నేతలను పేదలు కోరారు.


లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఆర్ఐ రమేష్

టూర్ ప్యాకేజీకి విశేష స్పందన : ఆర్టీసీ డీఎం



ఆర్టీసీ బస్సులో తీర్థయాత్రకు బయల్దేరుతున్న భక్తులు

వికారాబాద్, జూన్ 29(ఆంధ్రజ్యోతి): ఆలయాల సందర్శనకు ఆర్టీసీ ప్రవేశపెట్టిన టూర్ ప్యాకేజీకి స్కీంకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభిస్తోందని వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ అరుణ తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ.. ప్యాకేజీలో భాగంగా 64 మంది ప్రయాణికులు ఈ నెల 27న ధర్మపురి ఆలయ దర్శనానికి బయలుదేరారని తెలిపారు. 27న వికారాబాద్ హైదరాబాద్, వేములవాడ, కొండగట్టు, ధర్మపురి ఆలయల దర్శనానికి ప్యాకేజీలతో రెండు బస్సులను నడిపామన్నారు. దీంతో ప్రయాణికులు సంతోషించారని, ఇంకా వేర్వేరు రూట్‌లలో ప్యాకేజీలతో బస్సులు నడపాలని కోరారని వివరించారు.అరుణాచలం, మంత్రాలయం, భద్రాచలం రూట్లలో ప్యాకేజీలతో బస్సులు నడుపుతున్నామని, వికారాబాద్ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఒక్కో ట్రిప్పులో కనీసం 30 నుంచి 40మంది ప్రయాణికులు బుక్ చేసుకుంటే నేరుగా వారి కాలనీ వద్దకే బస్సును పంపుతామని డీఎం వెల్లడించారు. మరిన్ని వివరాలకు ప్రజలు, భక్తులు 9959226252, 9441224543, 9704039427 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

మృతురాలి కుటుంబానికి నాయకుడి పరామర్శ

కడ్తాల్, జూన్ 29(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గట్టిప్పలపల్లి గ్రామానికి చెందిన పల్లె సుశీలమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను తలకొండపల్లి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శించారు. మృతురాలి బంధువులకు ధైర్యం చెప్పారు. తన వంతుగా బాధిత కుటుంబానికి రూ.3వేలు ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో నాయకులు ఏదుల రాజు, జంగయ్య, కృష్ణయ్య, విజేందర్, వెంకటేశ్, ప్రవీణ్, అభి, తదితరులు ఉన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

అందరికీ ఆదర్శం.. హెలెన్ కెల్లర్

ఆమనగల్లు, జూన్ 29(ఆంధ్రజ్యోతి): ప్రపంచ స్థాయిలో పేరొంది మరెందరికో స్ఫూర్తిగా నిలిచిన హెలెన్ కెల్లర్ అందరికీ ఆదర్శమని ఆమనగల్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి గంప శ్రీనివాస్, కోశాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ గవర్నర్ మహేంద్రకుమారెడ్డి సూచనల మేరకు జూలై 1 నుంచి 8వ తేదీ వరకు కెల్లర్ వారోత్సవాలు క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశంలో కార్యక్రమ వివరాలను వారు వివరించారు. నేత్రవైద్య శిబిరం, ఐఓఎల్ ఆపరేషన్లు, మధుమేహ వ్యాధి నిర్ధారణ శిబిరాలు, విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ, రక్తదాన శిబిరాలు, పలువురు డాక్టర్లకు సన్మాన కార్యక్రమాలు చేపడుతామని గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.


మాట్లాడుతున్న లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి


గోప్యానాయక్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న హరీ్‌షరావు, నాయకులు

రాంబల్‌కు హరీ్‌షరావు పరామర్శ

కేశంపేట, జూన్ 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు రాంబల్‌నాయక్‌ను ఆదివారం సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీ్‌షరావు పరామర్శించారు. రాంబల్ తండ్రి గోప్యానాయక్ ఇటీవల మృతిచెందారు. ఆదివారం సంస్మరణ సభ నిర్వహించారు. హరీ్‌షరావు, మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివా్‌సగౌడ్, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్యయాదవ్, జైపాల్‌యాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, ఎర్ర శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, రవీందర్‌యాదవ్‌లు గోప్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. రాంబల్, ఆయన తల్లి సీతమ్మ, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మురళీధర్‌రెడ్డి, పల్లె నర్సింగ్‌రావు, నారాయణరెడ్డి, దేవేందర్, శేఖర్, శ్రీశైలంగౌడ్, జగనే్‌ష్‌రెడ్డి, సురేష్, బ్రహ్మచారి, సాజిద్, ఇమాంషరీఫ్, మల్లేష్, ప్రేమ్‌కుమార్‌గౌడ్, భగవత్‌రెడ్డి పాల్గొన్నారు.

తిమ్మాపూర్ వద్ద హరీ్‌షరావుకు ఘన స్వాగతం

కొత్తూర్: రాంబల్‌నాయక్‌ను పరామర్శించేందుకు కేశంపేట మండలానికి వెళ్తున్న ఎమ్మెల్యే హరీ్‌షరావుకు తిమ్మాపూర్ వద్ద ఎమ్మెల్సీ వీ్‌సకుమార్‌రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివా్‌సగౌడ్, నాయకులు ఘన స్వాగతం పలికారు. హరీ్‌షరావుకు శాలువా, పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతం పలికారు. బీఆర్ఎస్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, సత్తయ్య, పద్మారావు, అజయ్‌మిట్టునాయక్, శివచారి, దినే్‌ష్‌సాగర్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

లంబాడాలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి

కేశంపేట, జూన్ 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి వర్గంలో లంబాడా సామాజిక వర్గానికి స్థానం కల్పించాలని లంబాడా హక్కుల పోరాట సమితి(ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ చందర్‌నాయక్ డిమాండ్ చేశారు. ఎల్‌హెచ్‌పీఎస్ పంచాయతీ పోరుగర్జనతండాలో ఆదివారం నంగారభేరి కరపత్రాన్ని విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఎల్‌హెచ్‌పీఎస్‌ను స్థాపించి 28ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జూలై 1న తండాల్లో నంగారా జెండాలను ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. ఎల్‌హెచ్‌పీఎస్ పోరాటాలతోనే తండాలను ప్రభుత్వం పంచాయతీలుగా ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. లంబాడాల గోర్‌బోలి భాషను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. గిరిజన నిరుద్యోగులకు గత ప్రభుత్వం మంజూరు చేసిన ప్రొసీడింగ్స్ చెక్కులు ఇచ్చిన 30వేల మందికి వెంటనే నిధుల విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో మోహన్‌నాయక్, గోపాల్, బాబూలాల్, అయోధ్య, శ్రీనివాస్, సంతోష్, పరశురామ్, రవి, రాజేష్ నాయక్‌లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రామస్వామి

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

చేవెళ్ల, జూన్ 29(ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని ఏఐటీయూసీ రాష్ట్రకౌన్సిల్ సభ్యుడు రామస్వామి అన్నారు. ఆదివారం చేవెళ్లలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రతీ కార్మికుడికి నెలకు కనీస వేతనం రూ.26వేలివ్వాలని, జూలై 9న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలన్నారు. కార్మికులు సాధించుకున్న 44 రకాల చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మిక వర్గానికి అన్యాయం చేశారని అన్నారు. పెట్టుబడిదారులకు రద్దు, జీఎస్టీలతో చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతబడి కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. దేశవ్యాప్త సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు పాల్గొన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సత్తిరెడ్డి, మక్బూల్, మంజుల, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సాయిచంద్ సేవలు చిరస్మరణీయం

కడ్తాల్, జూన్ 29(ఆంధ్రజ్యోతి): తెలంగాణ మలి దశ ఉద్యమంలో తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దివంగత సాయిచంద్ మొక్కవోని సేవలు మరువలేనివని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేశ్ అన్నారు. ఆదివారం కడ్తాల్‌లోని కూడలిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సాయిచంద్ వర్ధంతి వేడుకను నిర్వహించారు. సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేశ్, మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ పాల్గొని నాయకులతో కలిసి సాయిచంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. పరమేశ్ మాట్లాడుతూ.. తన ఆట, పాటలతో ఉద్యమంలో, తెలంగాణ పునర్నిర్మాణంలో సాయిచంద్ విశేషమైన కృషి చేశారన్నారు. తెలంగాణ చరిత్రలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. సాయిచంద్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జోగు వీరయ్య, గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, రామునాయక్, ఆనంద్, తులసీరామ్‌నాయక్, యాదయ్య, మహేశ్, అంజి, శ్రీను, రమేశ్, రామచంద్రయ్య, శ్రీకాంత్, సురేశ్, ప్రశాంత్, రాములు, తదితరులు పాల్గొన్నారు.


రేషన్ కార్డులను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

కడ్తాల్, జూన్ 29(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉందని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేశ్, మండల అధ్యక్షుడు బోసు రవి అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కడ్తాల్‌లో నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులను రాజేశ్, రవి లబ్ధిదారులకు అందజేశారు. వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద వాడికీ రేషన్ కార్డు ఇస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రేషన్‌కార్డులు రాని వారు మీసేవలో అప్లై చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆంజీగౌడ్, బానుకిరణ్, కృష్ణ శ్రీను, రామకృష్ణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి

యాచారం, జూన్ 29(ఆంధ్రజ్యోతి): యువత గంజాయి డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాలు తీసుకొని జీవితాలను పాడు చేసుకోవద్దని సీఐ లిక్కి కృష్ణంరాజు, జోనల్ అన్నారు. ఆదివారం రాత్రి కుర్మిద్దలో గంజాయి, డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సీఐలు మాట్లాడుతూ.. యువకులు మద్యానికి బానిసగా మారవద్దని మీ కుటుంబాలకు మీరే దూరమవుతున్నారు అని గమనించాలన్నారు. తల్లిదండ్రులు ఎంతో శ్రమపడి చదివిస్తున్నారని, వారి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వడం పిల్లలుగా మీ బాధ్యత అని గుర్తు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేస్తే అడిగితే ఆధార్, బ్యాంక్ ఖాతా నంబర్లు, ఓటీపీలు చెప్పొద్దని గ్రామస్థులకు సూచించారు. బైక్, స్కూటీలు అతి వేగంగా నడిపి ప్రమాదాలకు గురికావొద్దన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కోసం పోలీసులు పలు వీడియోలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎస్సై అజయ్‌బాబ్లీ, ఏఎస్సై సోమనాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐ కృష్ణంరాజు

వర్షాకాలం.. వ్యాధుల భయం



సీజనల్ రోగాలతో అప్రమత్తత అవసరం


పరిగి-షాద్‌నగర్ రోడ్డులో ఇళ్ల మధ్య నిలిచిన మురుగు

- కలుషిత నీరు, అపరిశుభ్ర ఆహారం తీసుకోవద్దు
- పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి
- అప్రమత్తతోనే సంపూర్ణ ఆరోగ్యం
- వ్యాధి సోకితే రోగులు వెంటనే చికిత్స పొందాలి

పరిగి/కొడంగల్ రూరల్/దౌల్తాబాద్/దుద్యాల, జూన్ 29(ఆంధ్రజ్యోతి): ఎండ కాలం ముగిసింది. వర్షాకాలం వచ్చింది. వానలు భారీగా కురియకున్నా అడపాదడప కురిసే వర్షాలతో వచ్చే కొత్త నీరు, లోపించే పారిశుధ్యంతో వివిధ రకాల వ్యాధులు వస్తాయి. వైరల్ జ్వరాలు, మలేరియా, డయేరియా, డెంగీ వంటి వ్యాధులు ప్రబలుతాయి. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

వైరల్ ఫీవర్

వైరల్ జ్వరాన్ని సీజనల్ ఫీవర్ అని కూడా అంటారు. వాతావరణ మార్పులతో వైరల్ ఫీవర్ వస్తుంది. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు దీని బారిన పడతారు. జలుబు, దగ్గు, తరచూ తుమ్ములు, తలనొప్పి రావడం వైరల్ ఫీవర్ లక్షణాలు. డెంగ్యూ దోమకాటు వల్ల వస్తుంది. కీళ్ల నొప్పులు, ప్లేట్‌లెట్స్ పడిపోవడం, బలహీనత వంటి ఈ వ్యాధి లక్షణాలు.

అతిసార(డయేరియా)

కలుషిత నీరు, కలుషితాహారం కారణంగా అతిసార వస్తుంది. హోటళ్లలో, టిఫిన్లు వద్ద, ఇళ్లలో అపరిశుభ్ర నీరు తాగడం, నిల్వ ఉంచిన, నాణ్యత లేని, కీటకాలు వాలిన ఆహారం తినడం వంటివి అతిసార(డయేరియా)కు కారణం. 'ఇ-కోలై' బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించడం వల్ల వ్యాధి వస్తుంది. నిల్వ ఉన్న, మురిగిన ఆహారం, రోడ్లపైన అమ్మే పదార్థాలు, స్వీట్లు, మురిగిన పండ్లు తిన్నా ఈ వ్యాధి సోకుతుందని వైద్యులు చెబుతున్నారు. రోగనిరోధకత తక్కువగా ఉండే పిల్లలు, వృద్ధులు, మహిళలకు ఈ వ్యాధి ఎక్కువ వస్తుంది.

వ్యాధి లక్షణాలు ...

నీళ్ల విరేచనాలు, వాంతులు, కడుపునొప్పి అతిసార ప్రధాన లక్షణాలు. రోజుకు మూడు, అంతకంటే ఎక్కువసార్లు విరేచనాలైతే అతిసారగా నిర్ధారిస్తారు. ఇది బాక్టీరియా వల్లగానీ, వైరస్ వల్లగానీ వస్తుంది. వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, దాహం, నోరెండిపోవడం వంటి లక్షణాలుంటాయి. జీర్ణాశయం, పేగుల ఇన్ఫెక్షన్‌తో వ్యాధి తీవ్రత పెరుగుతుంది. వాంతులు, విరేచనాలతో రోగి శరీరంలోని లవణాలను కోల్పోతాడు. వ్యాధి సోకిన వ్యక్తికి విపరీతంగా దాహం వేస్తుంది. గొంతు, నాలుక తడారుతాయి. కళ్లు మూసుకుపోవడం, చర్మం పొడిబారడం వంటి లక్షణాలుంటాయి. మూత్ర విసర్జన తగ్గుతుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

మందులు వాడినా కొన్ని జాగ్రత్త తీసుకోవాలి. అతిసార సోకిన వారికి ఎక్కువగా ద్రవపదార్థాలి



టైఫాయిడ్.. లక్షణాలు

తీవ్ర జ్వరం, విరేచనాలతో శరీరంలో ఉండే నీటి శాతం తగ్గి డీహైడ్రేట్ అవుతారు. దీనిని టైఫాయిడ్ లక్షణాలుగా గుర్తించాలి. అలస్యం చేయకుండా వైద్య చికిత్స చేయించుకోవాలి. క్యూలెక్స్ దోమ వలన పైలేరియా(బోదకాలు) వస్తుంది. జపనీస్ ఎన్‌సెఫలైటిస్ అనే వైరస్ సోకితే ఇది వ్యాప్తి చెందుతుంది. దీని వలన మెదడు వాపు సైతం వస్తుంది. దోమలు కుట్టకుండా జాగ్రత్తపడాలి.

వ్వాలి. ఓఆర్ఎస్ పౌడర్‌ను నీటిలో కలిపి తాగించాలి. గ్లూకోజ్ వాటర్, ఉప్పు నిమ్మరం కలిపిన ద్రావకం, కొబ్బరినీళ్లు, మజ్జిగ, పాలు, బార్లీ వంటి వాటిల్లో ఏదో ఒకటి తరచూ ఇవ్వాలి. గంటకు రెండు లీటర్ల ద్రవపదార్థాన్ని రోగికి అందించాలి. ఇలా చేస్తే బ్యాక్టీరియా నశిస్తుంది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. కాచి చల్లార్చిన నీటినే తాగాలి. వేడి ఆహారమే తినాలి. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి.

దోమకాటుతో మలేరియా ...

మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి సంక్రమించిన ఆడ ఎనాఫిలిస్ దోమ కాటు ద్వారా వస్తుంది. దోమలు నీటినిల్వల్లో పెరిగి మలేరియాను వ్యాప్తి చేస్తాయి. ఈ దోమలు కుట్టడం ద్వారా ఏడు నుంచి పది రోజుల్లోపు ఒంటి నొప్పులతో కూడిన జ్వరం రోజు విడిచి రోజువస్తుంది. వ్యాధి లక్షణాలు కన్పించిన వెంటనే వైద్యుడితో చికిత్స చేయించుకోవాలి.

డెంగీతో తీవ్ర జ్వరం

దోమ కాటు ద్వారా ఆకస్మిక జ్వరం, నొప్పులు వస్తే అది డెంగీ కావచ్చు. ఇది ఆడ ఈడిస్ దోమ కాటుద్వారా వస్తుంది. ఈ దోమలు ఎక్కువగా పగటిపూట కుడతాయి. దోమకాటుతో మూడు నుంచి 14 రోజుల్లో డెంగీ వస్తుంది. తీవ్ర జ్వరం, కీళ్లు, కండరాల నొప్పులు, వాంతులు అవుతాయి. కొందరికి శరీరంపై దద్దుర్లు, చిగుళ్ల నుంచి రక్తం కారుతుంది. అత్యవసర చికిత్స తీసుకోవాలి. కొందరికి ప్లేట్‌లెట్స్ ఎక్కించాల్సి వస్తుంది. గర్భిణులు, పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి ప్రమాదం ఎక్కువ. వెంటనే చికిత్స చేయించుకోవాలి.

పచ్చ కామెర్లు

కాలేయ వాపు, కళ్ల పసుపుపచ్చగా మారడం, ఆకలి మందగించడం వంటి వాటిని పచ్చకామెర్ల వ్యాధిగా నిర్ధారిస్తారు. ఈ వ్యాధి సోకిన వారు ఆహార నియమాలు తప్పక పాటించాలి. వెంటనే వైద్య చికిత్స చేయించుకోవాలి. అలస్యం చేస్తే ప్రాణహాని ఉంటుంది.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసి అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌ను ఏర్పాటు చేశాం. 24గంటలు అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశాం. ఈ మూడు నెలలు ప్రతి ఆశా కార్యకర్త రోజుకు 50 ఇళ్లు తిరిగి ఫీవర్ సర్వే చేస్తారు. రోగులు ప్రబలే ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తాం. ప్రజలో గ్యాప్ ఎంపీడీవో, తహసీల్దార్లు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

- రవీందర్‌యాదవ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో

పరిశుభ్రత పాటించాలి



సీజన్‌తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వైరస్, బ్యాక్టీరియాల వలన వ్యాధులొస్తాయి. వర్షాకాలంలో కాచి చల్లార్చిన నీటినే తాగాలి. వేడిగా ఉన్నప్పుడే ఆహారం తినాలి. నిల్వ ఆహారాన్ని ఏ కాలంలోనూ తినొద్దు. వంటపాత్రలపై మూతలు పెట్టుకోవాలి. వ్యాధి వచ్చిన వెంటనే చికిత్స చేయించుకోవాలి.

- డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఇన్‌చార్జి డిప్యూటీ డీఎంహెచ్‌వో, వికారాబాద్

పారిశుధ్యంపై దృష్టిపెడుతున్నాం



ప్రజలు ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. మేం నిరంతరం పారిశుధ్య చర్యలు చేపడుతున్నాం. దోమల నివారణకు అన్ని కాలనీల్లో మందును పిచికారీ చేయిస్తున్నాం. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

- వెంకటయ్య, మునిసిపల్ కమిషనర్, పరిగి

వికారాబాద్‌కు ఔటర్ రింగ్ రోడ్డు వేయాలి

- వీడీడీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్


వీడీడీఎఫ్ సమావేశంలో అభివాదం చేస్తున్న నాయకులు

వికారాబాద్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): మన్నెగూడ వరకు ఏర్పాటవుతున్న రీజనల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్)కు కనెక్ట్ చేస్తూ వికారాబాద్‌కు ఔటర్ రింగ్ రోడ్డు వేయాలని వీడీడీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వికారాబాద్‌లో వీడీడీఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వికారాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి అంశాలవారీగా సమస్యలను ప్రతినిధులు, అధికారులకు నివేదించి పరిష్కారానికి కృషి చేయాలని తీర్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రమాదాలు జరుగుతున్న పోలీస్ అకాడమీ నుంచి మన్నెగూడ జాతీయ రహదారి(ఎన్‌హెచ్ 163) పనులను తక్షణమే చేపట్టాలన్నారు. అనంతగిరి ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు వెంకటరత్నం, శ్రీశైలం మాట్లాడుతూ.. జిల్లా ప్రజల చిరకాల కోరిక గ్రామీణ విశ్వ విద్యాలయం వికారాబాద్‌లో ఏర్పాటు చేయాలని, జిల్లాలో కేంద్రీయ విద్యాలయం, నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. అనంతగిరిని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులు అశోక్, ఆనంద్ గౌడ్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. పోరం ప్రతినిధులు దేవదాసు, మాణిక్ రెడ్డి, మారుతి, వక్తలు మాట్లాడుతూ.. అనంతగిరి, రామయ్యగూడ, గంగారం మార్గాల్లో రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని కోరారు. వికారాబాద్ - కృష్ణ రైల్వే మార్గాన్ని చేపట్టాలని, జిల్లాలో యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ఏర్పాటు చేయాలని పరిగి నియోజకవర్గ ప్రతినిధి నాగేశ్, రాములు కోరారు. కార్యక్రమంలో వీడీఎఫ్ కమిటీ మాజీ సభ్యుడు శుభప్రద్, తెలంగాణ లెక్చరర్ ఫోరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రఘుపతిరెడ్డి, మహేష్, ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధులు సుధాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, విజయకుమార్, ఆకుల నందకుమార్, గీత, షఫీ, రామచందర్, పులుమద్ది శ్రీను, కాంతకుమార్, అనంతయ్య, జగన్నాథం పాల్గొన్నారు.

ప్రతీ తండాకు శుద్ధమైన తాగునీరు

ఆమనగల్లు, జూన్ 29(ఆంధ్రజ్యోతి): కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రతీ తండాకు ఫ్యూరిఫైడ్ తాగునీటిని అందించాలన్నదే ఐక్యత ఫౌండేషన్ ధ్యేయం అని ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఈవో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ ఎర్రకుంట తండాలో ఆదివారం ఆయన పర్యటించారు. హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు తండాలో రూ.1.5లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫయింగ్ సెంటర్‌ను సుంకిరెడ్డి ప్రారంభించారు. తండా వాసులు రాఘవేందర్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఫౌండేషన్ ద్వారా పాటుపడుతున్నట్లు తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధికి కృషిచేస్తున్నట్లు చెప్పారు. అంధత్వ నివారణ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా ముందుకు తీసుకుపోవాలన్న లక్ష్యంతో జూలై 4 నుంచి 13 వరకు మెగా వైద్య శిబిరాలను నిర్వహించి వైద్య సేవలందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు మండ్లి రాములు, నాయకులు బొబ్బిలి, రాజశేఖర్, కృష్ణ, బిచ్యా, మోత్యా, నర్సు, హన్మంత్, నంగ్యా, గంగ్యా, హర్యా, రాములు, శ్రీను, రమేశ్, పంతు, భాస్కర్, సికిందర్, లాలా, శివ, కుమార్, చిన్న, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

కడ్తాల్: ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రతీ ఒక్కరు పాలుపంచుకోవాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. కానుగు బావితండాలో నిర్మిస్తున్న తుల్జాభవానీ ఆలయానికి ఫౌండేషన్ ద్వారా రూ.లక్ష చెక్కును ఆయన అందజేశారు. సుంకిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్యాత్మిక కార్యక్రమాలకు పెద్దపీట వేస్తోందన్నారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి బిక్య పాండు నాయక్, బిచ్యా, నర్సింగ్, దేవ్, ఫౌండేషన్ సభ్యులు టీంము పాల్గొన్నారు.

ప్రజారోగ్య సంరక్షణకు ప్రభుత్వం పెద్దపీట

తలకొండపల్లి, జూన్ 29(ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్య పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆమనగల్లు మార్కెట్ చైర్మన్ వెంకటరెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు కల్పించి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. తలకొండపల్లి మండలం అంతారానికి చెందిన స్వప్నబేగం అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. చికిత్సకు ఆర్థిక సాయమందించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.1లక్ష ఎల్‌వోసీ చెక్కును మంజూరు చేయించారు. ఆదివారం వెంకటరెడ్డి స్వప్నబేగం తండ్రి ఆరిఫ్‌కు ఎల్‌వోసీ అందజేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదల ఆరోగ్య పరిరక్షణ రూ.10లక్షల వరకు వైద్య ఖర్చులను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే నారాయణరెడ్డి సహకారంతో మండల అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహులు, ఆజీజ్, అశోక్‌రావు, రవీందర్‌గౌడ్, మహేశ్, మల్లేశ్, జాఫర్, లక్ష్మణ్, గౌస్, విష్ణు, శివ పాల్గొన్నారు.

మేడిపల్లి కలాన్‌లో అంధకారం

- ఓ వైపు వర్షం.. మరోవైపు చీకటి
- గ్రామంలో అనారోగ్యంతో పది నెలల చిన్నారి మృతి
- చీకట్లోనే మృతదేహం వద్ద కుటుంబీకులు
- ఫోన్ చేసినా స్పందించని విద్యుత్ శాఖ అధికారులు


కరెంటు లేక చీకట్లో ఆరుబయటికి వచ్చిన గ్రామస్తులు

పూడూరు, జూన్ 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని మేడిపల్లి కలాన్‌లో అంధకారం అలుముకుంది. ఆదివారం గ్రామంలో వర్షం కురిసింది. వర్షానికి తోడు కరెంటు కూడా లేక గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు. ఇండ్లో చీకటి, బయట వర్షంతో తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. గంటల తరబడి కరెంటు లేక చిన్నారు, వృద్ధులు ఇబ్బంది పడ్డారు. గ్రామంలో ప్రవీణ్-మానస దంపతుల పది నెలల చిన్నారి అనారోగ్యంతో మృతిచెందింది. గ్రామస్తులు బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లలేన్నా గ్రామంలో అంధకారం నెలకొంది. వర్షం తగ్గిన తర్వాత కొందరు విద్యుత్ అధికారులకు, లైన్‌మెన్‌కు ఫోన్ చేసినా స్పందించలేదని గ్రామస్తులు తెలిపారు. గంటల తరబడి విద్యుత్ లేక ఇబ్బంది, ఫోన్లు చేసినా స్పందించని విద్యుత్ శాఖ సిబ్బందిపై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

పరిగి, జూన్ 29(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా జూలై 9న నిర్వహించనున్న సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈశ్వర్‌రావు, జిల్లా కార్యదర్శి రామకృష్ణ పిలుపునిచ్చారు. పరిగిలో ఆదివారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నది ఆరోపించారు. స్వాతంత్య్రానికి పూర్వం పోరాడి సాధించుకున్న చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఇప్పటివరకు 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. పని గంటలను ఎనిమిది నుంచి 12 గంటలకు పెంచిందని విమర్శించారు. దేశవ్యాప్త సమ్మెకు ప్రతి ఒక్కరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు స్వరూప, దేవి, అంగమ్మ, బాలమణి, పాండు, వెంకట్రాములు, బాలయ్య, నర్సింహులు, నరేష్ పాల్గొన్నారు.

ఆస్తిపన్ను చెల్లింపునకు నేడే ఆఖరు

- ముగియనున్న రాయితీ చెల్లింపు గడువు

తాండూరు, జూన్ 29(ఆంధ్రజ్యోతి):ఆస్తిపన్ను రెండో అర్ధ వార్షిక చెల్లింపునకు ఈ రోజు(30 జూన్) మాత్రమే మిగిలి ఉంది. 30లోగా ఆస్తి పన్ను చెల్లిస్తే ఫైన్ ఉండదు. గడువు దాటిన తర్వాత ఆస్తిపన్ను చెల్లింపునకు నాటికి రూ2 పెనాల్టీ పడనుంది. అందుకు మునిసిపాలిటీలో ఏడాదికి రెండు విడతల్లో ఆస్తిపన్ను వసూలు చేస్తారు. మొదటి అర్ధవార్షిక పన్ను ఏప్రిల్-సెప్టెంబరు కాలానికి జూన్ ఆఖరిలోగా చెల్లించాలి. రెండో అర్ధవార్షిక అక్టోబర్-మార్చి నెలల పన్ను డిసెంబర్‌లో వసూలు చేస్తారు. అయితే చాలా మంది ఇంటి యజమానులు సంవత్సరానికి ఒకేసారి పన్ను చెల్లించాలని ఆలోచనలో ఉంటారు. అయితే ప్రతి అర్ధవార్షిక పన్ను చెల్లిస్తే ఫైన్ పడదు. ప్రస్తుతం రెండో అర్ధవార్షిక పన్ను నేటితో ముగియనుంది. అయితే తాండూరులో ఆస్తిపన్నుపై సిబ్బంది, అధికారులు సీరియస్‌గా తీసుకోవడం లేదు. ఇళ్ల యజమానులు ఇప్పటి వరకు చాలా మందికి డిమాండ్ నోటీసులు సిబ్బంది ఇవ్వలేదని చెబుతున్నారు. అలాగే ఆస్తిపన్ను వసూళ్లపై మునిసిపాలిటీలో తరచూ అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహించడం లేదు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఒకటి రెండు సార్లు మాత్రం స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నారు తప్పితే పన్నుల వసూళ్లపై నిరంతరం దృష్టిసారించడం లేదని విమర్శలు వస్తున్నాయి.

మాదక ద్రవ్యాల నివారణకు చర్యలు

● వికారాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ భాస్కర్

ఫేస్ టు ఫేస్



తాండూరు, జూన్ 29 (ఆంధ్రజ్యోతి) : వికారాబాద్ జిల్లాలో మాదక ద్రవ్యాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.విజయ భాస్కర్ తెలిపారు. ఆయన ఆదివారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు.

ఆంధ్రజ్యోతి: గతేడాది జిల్లాలో నమోదైన గంజాయి కేసులు?

ఎక్సైజ్ అధికారి: జిల్లావ్యాప్తంగా 22గంజాయి కేసులు నమోదు కాగా 28మందిని అరెస్టు చేశాం.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో సీజ్ చేసిన గంజాయి?

ఎక్సైజ్ అధికారి: గతేడాది జిల్లాలో 170కిలోల ఎండుగంజాయిని సీజ్ చేశాం.

ఆంధ్రజ్యోతి: అత్యధికంగా గంజాయి కేసులు ఎక్కడ?

ఎక్సైజ్అధికారి: జిల్లాలో అత్యధికంగా వికారాబాద్ పరిధిలో గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నాం. పలువురిపై కేసులు నమోదు చేశాం.

ఆంధ్రజ్యోతి: గంజాయి రవాణాకు అడ్డుకట్ట ఎలా?

ఎక్సైజ్ అధికారి: గుట్టుచప్పుడు కాకుండా రైళ్ల ద్వారా గంజాయి రవాణా అవుతోంది. రైల్వేస్టేషన్లలో నిఘా ఏర్పాటు చేయడంతో పాటు ముమ్మర తనిఖీలు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఫిర్యాదు ఎలా చేయాలి?

ఎక్సైజ్ అధికారి: మాదకద్రవ్యాల క్రయ విక్రయాల వివరాలు సమాచారాన్ని సెల్ 7330844835 లేదా 8247687223 నంబర్‌కు ఫోన్ చేసి తెలపవచ్చు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. మాదకద్రవ్యాల నివారణకు ప్రజలు సహకరించాలి.

నిరాధారమైన రాతలను ఖండిస్తున్నా

● మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



వికారాబాద్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): నిరాధారమైన రాతలు రాయడాన్ని ఖండిస్తున్నానని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. ఓ టీవీ కార్యాలయంపై శనివారం జరిగిన దాడి ఘటనను ఖండిస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు తావులేదన్నారు. సమాజంలో జరుగుతున్న మంచి చెడులను విశ్లేషించి ప్రజలకు సమాచారం అందించడం జర్నలిస్టుల ప్రధాన బాధ్యత అన్నారు. కొన్ని సంస్థలు, వ్యక్తులు సమాజాన్ని చెడువైపు నడిపిస్తున్నారని, జర్నలిస్టుల విలువలను దిగజార్చుతున్నారన్నారు. ఇది సమాజానికి, పత్రిక మీడియా స్వేచ్ఛకు మంచిది కాదన్నారు. ఫోన్ టాపింగ్ వ్యవహారంలో రాష్ట్ర అంతర్గత భద్రతకు సంబంధించిన విషయమని అభిప్రాయపడ్డారు. దీనిపై విచారించేందుకు హైకోర్టు ఉందని, ప్రత్యేకంగా సిట్ ఏర్పాటు చేయబడిందన్నారు.

పారిశుధ్య పరిరక్షణకు కృషి చేయాలి



అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రెడ్డి

కీసర, జూన్ 29(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రెడ్డి అన్నారు. 100రోజుల ప్రణాళికలో భాగంగా ఆదివారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి ఆర్‌జీకే కాలనీలో తడి, పొడి చెత్తపై వెంకట్‌రెడ్డి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

మొహర్రం ఉత్సవాలు ప్రారంభం



కులకచర్లలో ప్రతిష్ఠించిన పీర్లు

కులకచర్ల, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): కులమతాలకతీతంగా జరుపుకునే మొహర్రం ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. కులకచర్ల, ముజాహిద్‌పూర్, బండవెల్కిచర్ల తదితర గ్రామాల్లో మొహర్రం సందర్భంగా చావిడిల్లో పీర్లను ప్రతిష్ఠించారు. తొమ్మిది రోజుల పాటు పీర్లకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. చావిడిల ఎదుట రాత్రి సమయంలో ప్రజలు అలయ్ ఆడటంతో సందడి నెలకొంటుంది. చివరి రోజు పీర్ల ఊరేగింపుతో నిమజ్జనానికి తరలిస్తారు.

వచ్చేనెల 19 నుంచి వేంకటేశ్వరాలయంలో పవిత్రోత్సవాలు



పవిత్రోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలయ ధర్మకర్తలు

కొడంగల్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): పేదల తిరుపతిగా పేరొందిన కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జూలై 19 నుంచి 22వరకు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు. ఆలయంలో ఆదివారం పవిత్రోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆలయ పవిత్రతను కాపాడేందుకు మూడు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, పురోహితులు, పట్టణ ప్రముఖులు, ఈవో రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించండి



ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న నాగారం గ్రామస్థులు

కీసర, జూన్ 29(ఆంధ్రజ్యోతి): నాగారం మున్సిపల్ పరిధిలోని కోమటివాని కుంట నుంచి చర్లపల్లి వరకు రోడ్డు విస్తరణలో భాగంగా స్థలం కోల్పోయిన వారికి నష్ట పరిహారం వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరారు. నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కె.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కాలనీ వాసులు ఆదివారం ఎంపీ ఈటల రాజేందర్‌రెడ్డి నివాసంలో వినతి పత్రం అందజేశారు.

ఆశావహుల చూపు.. రిజర్వేషన్ల వైపు

● పల్లెల్లో స్థానిక ఎన్నికలపై జోరుగా చర్చ
● పోటీకి సై అంటున్న నాయకులు



బషీరాబాద్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సన్నద్ధమవుతుండగా పల్లెల్లో రాజకీయ వేడి మొదలైంది. ఈనేపథ్యంలో ఆశావహుల చూపంతా రిజర్వేషన్లపైనే ఉంది. గతంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు కలిపి 50శాతం ఉండగా, ఈ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలనే డిమాండ్ కొనసాగుతోంది. ఈ విషయంలో ప్రభుత్వ నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా, ఈసారి రిజర్వేషన్లు ఏవిధంగా ఖరారు చేస్తారనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మూడు నెలల్లోగా స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఇటీవల ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో స్థానిక రాజకీయాలపై ఆసక్తి ఉన్న ఆశావహులు, ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తమవుతున్నారు. ఎన్నికల్లో పోటీకి ఆశావహులు ప్రధాన పార్టీ మద్దతుపై దృష్టిసారిస్తూ పల్లెల్లో తమదైన శైలిని ప్రదర్శిస్తూ ఓటర్లను కూడగట్టే పనిలో నిమగ్నమవుతున్నారు. ఇదిలా ఉండగా పల్లెల్లో స్థానిక ఎన్నికలపై ఎక్కడ చూసిన జోరుగా చర్చలు జరుగుతున్నాయి.

జడ్పీటీసీ బరిలో ఉంటా



ఈసారి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున బరిలో ఉంటానని ఆశిస్తున్నా. ఈ ఎన్నికల్లో రిజర్వేషన్ అనుకూలిస్తే జడ్పీటీసీగా బరిలో దిగుతా. ఎమ్మెల్యే సహకారంతో 12ఎంపీటీసీ స్థానాలను గెలిపించుకునే బాధ్యతను తీసుకుంటా. - మాజీ వైస్ ఎంపీపీ ఖాలేద్

గ్రామాల్లో మొదలైన రాజకీయ సందడి

కులకచర్ల: గ్రామాల్లో రాజకీయ సందడి మొదలైంది. మండలంలో 33 గ్రామ పంచాయతీలకు, 12ఎంపీటీసీలకు ఎన్నికలు జరగనున్నాయి. 17నెలలుగా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్న గ్రామ పంచాయతీ పాలకవర్గాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని అధికార కాంగ్రెస్‌తో పాటు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు సిద్ధమయ్యారు. ఇప్పటికే మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో కొందరు నాయకులు రెండు పదవుల్లో ఒక్కటన్నా దక్కదా అంటూ ప్రచారం నిర్వహించి రూ.లక్షల్లో ఖర్చు చేశారు.

‘హస్త’రేఖ

(ఐదో పేజీ తరువాయి)

వెళ్లబోసుకున్న వార్తలు ప్రజలకు తెలిసిందే. మొదట్నుంచీ పార్టీలో ఉన్నవారు కొందరైతే, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారు కొందరున్నారు. ఇంకా ఉమ్మడి ఏపీలో టీడీపీ అధికారంలో ఉన్నపుడు టీడీపీలో, ఆ తర్వాత కాంగ్రెస్‌లో, స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ వచ్చాక అందులోకి వచ్చారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో ఇందులో చేరిన వారు సైతం ఉన్నారు. కొంత మంది ఎంపీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరారు. వారు కూడా పదవులను ఆశించడం పార్టీలో చర్చనీయమైంది.

మూడు రకాల ఫామ్స్.. వివరాలివే..

పార్టీని పూర్తిగా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పటిష్టపర్చడంలో భాగంగా క్షేత్ర స్థాయి వివరాల సేకరణలో భాగంగా కాంగ్రెస్ ఆధునిక దిశలో అడుగులు వేస్తున్నది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మూడు రకాల ఫామ్స్‌ను రూపొందించింది. ఇందులో క్షేత్ర స్థాయిలో వివరాలు సేకరిస్తారు. మండల స్థాయి కార్యకర్తల వివరాలు, వివిధ ప్రభుత్వ సంస్థల పదవులకు, పార్టీ పదవుల నామినేషన్ కోసం దరఖాస్తు, బ్లాక్, మండల డివిజన్ అధ్యక్షుల ప్రొఫైల్ కోసం దరఖాస్తులను రూపొందించారు. ఈ ఫామ్స్ ద్వారా 33 రకాల వివరాలను సేకరిస్తున్నారు. వ్యక్తిగత వివరాలతోపాటు విద్య, కులం, వృత్తి, కార్యకర్త పోలింగ్ బూత్ నంబర్, రాజకీయ వివరాలు, పార్టీ సభ్యత్వం, ఎప్పటి నుంచిఇ కొనసాగుతున్నారు, గతంలో ఏదైనా రాజకీయ పార్టీలో పని చేశారా, ఉంటే ఏ పార్టీలో, ఇలా అన్నిరకాల వివరాలతో పాటు పార్టీలో ప్రస్తుత పదవి, ఏదైనా ఎన్నికల్లో పోటీ చేశారా, ఎన్నికైన సంవత్సరం, ఫలితాలు, పోలైన ఓట్లు, ఆయా పోలింగ్ బూత్‌లలో 2024-29లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో, 2018-23 అసెంబ్లీ ఎన్నికల్లో, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, వార్డు సభ్యుల ఎన్నికల్లో పోలైన ఓట్ల వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. బ్లాక్, మండల, డివిజన్ అధ్యక్షుల ప్రొఫైల్‌లో 16 రకాల వివరాలను అడిగారు. వ్యక్తిగత వివరాలతోపాటు పార్టీకి అందించిన సేవలు, పొందిన పదవుల వివరాలు కూడా సేకరిస్తున్నారు.

జాప్యమేలా జహాపనా?

(ఐదో పేజీ తరువాయి)

వసతి గృహ నిర్మాణాన్ని ప్రారంభించారు. దీని కోసం దాదాపు రూ.200 కోట్లు మంజూరు చేశారు. నిర్మాణానికి పాతకొడంగల్ సమీపంలో 20 ఎకరాలు కేటాయించి భూమిపూజ చేశారు. అయినా పనులు ప్రారంభం కాకపోవడంతో స్థానికుల నుంచి వ్యతిరేకత వస్తోంది.

సమీక్షలు నిర్వహించినా..

కొడంగల్ ప్రాంత అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి నిధులు మంజూరు చేసినా పనుల్లో జాప్యం జరగడంతో స్థానికుల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తున్నా అందుకు అనుకూలంగా పనులు సాగడంలేదు. పనుల వేగవంతానికి రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టర్ ప్రతీక్‌జైన్ సంబంధిత అధికారులతో తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు వారంలో నాలుగు రోజులపాటు కొడంగల్ ప్రాంతంలో పర్యటిస్తూ పర్యవేక్షిస్తున్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి సైతం ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లు, అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చినా ఫలితం లేకుండాపోతోంది.



అప్పాయిపల్లి శివారులో మెడికల్ కళాశాల కోసం సేకరించిన స్థలం

దళితులపై దాడులను పట్టించుకోరా?



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న వెంకట్‌రాములు

తాండూరు రూరల్, జూన్ 29, (ఆంధ్రజ్యోతి): దళితులపై దాడులు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్‌రాములు ఆరోపించారు. మండలంలోని చెనిగేష్‌పూర్, బెల్కటూర్ గ్రామాల్లో ఆదివారం బాధితులను పరామర్శించారు. చెనిగేష్‌పూర్ గ్రామంలో ఎరుకల కులానికి చెందిన శారద బస్వరాజ్ కుటుంబంపై దాడి చేసిన అగ్రకుల పెత్తందారులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీల కులం పేరుతో దూషించి దాడులు దౌర్జన్యాలు, అవమానాలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దళిత యువకుడు బరాత్ చేసుకుంటే కులం పేరుతో దూషించడం వంటివి చేస్తున్నారని ఇవన్నీ చేసిన వారిపై అట్రాసిటీ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మహిప్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె. శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యు.బుగ్గప్ప, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, నాయకులు రఘుపతి, నరేష్, బాధితులు బస్వరాజ్, శారద, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధిలో రాణించాలి



రంగాపూర్‌లో దాతలను సన్మానిస్తున్న సత్యసాయి సేవాసమితి ప్రతినిధులు

పరిగి, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని సత్యసాయి సేవాసంస్థల అధ్యక్షుడు పి.వెంకట్‌రావు అన్నారు. మండలంలోని రంగాపూర్, మాదారం సేవా సమితిల ఆధ్వర్యంలో టైలరింగ్‌పై శిక్షణ పొందిన మహిళలకు ఆదివారం 108మందికి టైలరింగ్ మిషన్లు, ధృవీకరణపత్రాలు అందజేశారు. అంతకు ముందు రంగాపూర్ గ్రామంలో సాయి నామ సంకీర్తన గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు ఒక్క టైలరింగ్‌లోనే కాకుండా అనేక ఉపాధి మార్గాలు ఉన్నాయని తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా వృద్ధి చెందాలని సూచించారు. మానవతా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. అదేవిధంగా సేవాదృక్పథంతో ఉంటూ ఆదర్శవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జి మాధవీలత, రంగాపూర్ సోలిపేట్ బ్రదర్స్, టైలరింగ్ శిక్షణ, కుట్టుమిషన్ల పంపిణీకి సహకరించిన దాతలకు సేవా సమితి ప్రతినిధులు సన్మానించారు.

అ‘పూర్వ’ సమ్మేళనం



సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

కొడంగల్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీ బాలాజీ కేజీ ఉన్నత పాఠశాలలో 1999-2000 బ్యాచ్‌కు చెందిన పదోతరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయసమ్మేళనం జరుపుకున్నారు. అప్పట్లో విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య, ఉపాధ్యాయులు పద్మ, శరత్‌కళ, రవి, నారాయణ, నర్సింగ్ నాయక్, పూర్వ విద్యార్థులు రవి, చారి, శ్రీనివాస్, వినోద్ పాల్గొన్నారు.

నేడు జినుగుర్తి జీహెచ్ఎంకు ఘనంగా వీడ్కోలు

తాండూరు రూరల్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జినుగుర్తి జీహెచ్ఎం మృత్యుంజయ స్వామి ఉద్యోగ విరమణ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నేడు(సోమవారం) ఏర్పాటు చేసినట్లు పీఆర్టీయూ తాండూరు మండల అధ్యక్షుడు జొన్నల వినోద్ కుమార్, కార్యదర్శి పురుషోత్తంరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్యవైశ్య కల్యాణ మండపంలో సోమవారం(నేడు) ఉదయం 11.30 గంటలకు జరిగే వీడ్కోలు సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, డీఈవో రేణుకాదేవి, రాష్ట్ర పీఆర్టీయూటీఎస్ గుండు లక్ష్మణ్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

రైతు కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



మృతుడికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్

కోట్‌పల్లి, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని బార్వాద్ గ్రామంలో శనివారం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతిచెందిన సీనియర్ నాయకులు, రైతు పట్లోళ్ల మహేందర్‌రెడ్డి అంత్యక్రియలు ఆదివారం ముగిశాయి. వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, బీజేపీ జిల్లా నాయకులు తదితరులు అంత్యక్రియలలో పాల్గొని కుటుంబాన్ని ఓదార్చారు. వారి వెంట నాయకులు ఉన్నారు.

అనారోగ్యంతో వీఆర్ఏ మృతి



బాధిత కుటుంబానికి ప్రభుత్వ సాయాన్ని అందజేస్తున్న ఆర్ఐ

మోమిన్‌పేట్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎన్కతల గ్రామానికి చెందిన వీఆర్ఏ తలారి లక్ష్మి(60) శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. వీఆర్ఏ మృతి పట్ల రెవెన్యూ అధికారులు, సిబ్బంది సంతాపం తెలిపారు. తహసీల్దార్ రవీందర్ సూచన మేరకు ఆమె కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఆర్ఐ గోవర్ధన్ రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రామవేదంర్, వెంకటయ్య పాల్గొన్నారు.

కొండాపూర్ కలాన్‌లో..



చంద్రశేఖర్(ఫైల్)

దారూరు, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొండాపూర్ కలాన్ గ్రామానికి చెందిన డి.చంద్రశేఖర్ అనారోగ్యంతో ఆదివారం తెల్లవారు జామున మృతిచెందారు. వివిధ దిన పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేశారు. ఇటీవల ఆయన ఆరోగ్యం దెబ్బతినడంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతి చెందారు. చంద్రశేఖర్‌కు భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కాగా చంద్రశేఖర్ మృతి విచారకరమని జర్నలిస్ట్ సంఘం నాయకులు సానుభూతి వ్యక్తంచేశారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, జర్నలిస్టులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

క్రైం కార్నర్

గంజాయి పట్టివేత.. వ్యక్తి అరెస్టు



గంజాయితో పట్టుబడిన వ్యక్తితో ఎక్సైజ్ పోలీసులు

తాండూరు, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి గంజాయిని పట్టుకోవడంతో పాటు ఒక వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. జిల్లా ఆబ్కారి అధికారి విజయ భాస్కర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం తాండూరు ఎక్సైజ్ పరిధిలో తాండూరు నిర్వహించినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఈ విశ్వసనీయ సమాచారం మేరకు డీటీఎఫ్ వికారాబాద్ టీమ్ దాడులు నిర్వహించి కోట్‌పల్లి మండలంలోని మోత్కూర్ గ్రామంలో ఎండుగంజాయి ఉన్నట్లు సమాచారం అందింది. ఈ మేరకు సోదాలు చేసి శశివర్ధన్‌గౌడ్ వద్ద 243గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ ప్రేమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. అతడి మొబైల్ ఫోన్‌ను పరిశీలించగా సుమారు 10మంది వ్యక్తులతో అమ్మకాలు జరిగినట్లు తెలిసిందని ఎస్ఐ వివరించారు. శశివర్ధన్‌గౌడ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

వీధికుక్క దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలు

చౌడాపూర్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): వీధికుక్క దాడిలో చిన్నారికి గాయాలైన ఘటన చౌడాపూర్ మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని పచాప్‌కుంట తండాలో ఆదివారం మూడు సంవత్సరాల చిన్నారి ఇంటి ఆవరణలో ఆడుకుంటుండగా వీధికుక్క దాడి చేసింది. ఈ ఘటనలో చిన్నారి ముఖం, చేతులు, శరీరంపై తీవ్రగాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మహబూబ్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీధి కుక్కల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని తండావాసులు కోరారు.

మతిస్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య

బంట్వారం, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): చెట్టుకు ఉరేసుకొని మతిస్థిమితంలేని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈఘటన బంట్వారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం పాశేపల్లి గ్రామానికి చెందిన మేతరి రమేష్ (30) మేస్త్రీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి బంట్వారం మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి రమేష్ చెల్లెలు ఇంటికి వచ్చాడు. ఆదివారం ఉదయం ఇంట్లో అందరూ కలిసి భోజనం చేసినా తర్వాత ఇంట్లో నుంచి గోడ దూకి వెళ్లాడు. సాయంత్రం అయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు వెతుకగా గ్రామ శివారులో ఉన్న నాగులపల్లి నారాయణ పొలంలో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు పోలీసులు సమాచారం అందించడంతో పోలీసులు అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతుడి భార్య సరోజ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విమల తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగిస్తామన్నారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

విగ్రహావిష్కరణకు తరలిన ప్రజాసంఘాల నాయకులు



సాయిచంద్ విగ్రహ ఆవిష్కరణకు వెళ్తున్న నాయకులు

కొడంగల్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్ వేద సాయి చంద్ మౌర్య విగ్రహావిష్కరణకు ప్రజాసంఘాలు, వివిధ పార్టీల నాయకులు తరలివెళ్లారు. అమరచింతలో ఆదివారం తలపెట్టిన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి స్థానిక అంబేడ్కర్ చౌరస్తా నుంచి తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, దళిత సంఘాల తాలూకా నాయకులు డప్పు శ్రీనివాస్, చిన్నికృష్ణ, గౌరగాళ్ల కృష్ణ, ప్రకాశ్, బాలకృష్ణయ్య, కృష్ణయ్య, డప్పు సురేశ్, దీపక్, బాలు తదితరులు వాహనాల్లో బయల్దేరి వెళ్లారు.

దళిత రైతుల సాగు భూమిని కాపాడాలి



మాట్లాడుతున్న దళిత ప్రజా సంఘాల నాయకులు

దుద్యాల, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): దళిత రైతుల సాగుభూమిని కాపాడాలని దళిత ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దుద్యాల మండల కేంద్రంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. దుద్యాల మండల కేంద్రంలో సర్వే నెం.1246/అలో ఎకరా 4గుంటల భూమి వారసత్వంగా రావడంతో కాస్తులో ఉంటూ సాగు చేసుకుంటున్న రైతుల పొలంలో అగ్రకుల పెత్తందారులు ఇటీవల నకిలీపత్రాలు సృష్టించి పట్టా చేసుకున్నారని ఆరోపించారు. పంటను నష్టంచేసి పట్టా చేసుకున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు వెంకట్రాములు, ఉప్పలి మల్కయ్య, ఆర్.మహిపాల్, శ్రీనివాస్, బుగ్గప్ప పాల్గొన్నారు.

పర్యవేక్షణ ఏది?

● లీకేజీలతో తాగునీరు వృథా



పాత తాండూరులో లీకేజీతో వృథా పోతున్న తాగునీరు

తాండూరు, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం వర్షకాలం ప్రారంభమైంది. లీకేజీలు , మరమ్మత్తులు చేయకపోతే ప్రజలు డయేరియాతో పాటు ఇతర వ్యాధుల బారిన పడే అవకాశాలు ఉన్నాయి. లీకేజీల పేరిట లక్షల్లో ఖర్చు చేస్తున్నా మరమ్మతులు చేయడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. తాండూరు మున్సిపల్ పరిధిలో పాత తాండూరు గుండు పీర్ల ఏరియా, అయ్యప్పనగర్, పాత తాండూరు అంబేడ్కర్ పార్కు సమీపం, సాయిపూర్ ప్రాంతంలో పలు లీకేజీలు ఉన్నాయి. అధికారులు పర్యవేక్షణ లేక పోవడం వల్ల తాగు నీరంతా రోడ్లపై వృథాగా ప్రవహిస్తోంది. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. తాండూరు మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చొరవ చూపి లీకేజీలు లేకుండా చూడాలని కోరుతున్నారు.